వింధ్యగిరిలో సంక్రాంతి సంబరాలు



చండీమాత ఆలయంలో పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, డాక్టర్ దానేటి శ్రీధర్, నర్తు రామారావు తదితరులు



వస్త్రదానం చేస్తున్న డాక్టర్ శ్రీధర్, నర్తు రామారావు తదితరులు



తప్పెటగుళ్ల ప్రదర్శన

వింధ్యగిరి గ్రామంలోని కొఠారి చండీమాత ఆలయ ప్రాంగణంలో శ్రీకాకుళం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ దానేటి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఏపీ జీఅండ్‌బీసీ చైర్మన్ నర్తు రామారావుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గంగిరెద్దులు, తప్పెటగుళ్ల ప్రదర్శనలు జరగ్గా.. వీటిని తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. తరువాత గ్రామంలో మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సుమారు ఏడు వందల మందికి వైద్య, రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. రాజపురం పరిసర ప్రాంతాలకు చెందిన పేదలకు మెడికవర్ ఆస్పత్రిలో నామమాత్రపు ఫీజుతో కార్పొరేట్ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రెండు వేల మందికి చీరలు, పంచెలు వితరణ చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్, ఎన్ని అశోక్, కృష్ణారౌళో, పాండవ చంద్రశేఖర్, వై.నీలయ్య, సర్పంచ్ సనపల జానకీరావు, ఎంపీటీసీ సభ్యులు కృష్ణారావు, సత్యన్నారాయణపాఢి, బి.ఢిల్లీబాబు, బి.వెంకటరావు, కార్తీక్, సనపల కామేశ్వరరావు, ఆనింగి జగ్గారావు, ఆదినారాయణ పాల్గొన్నారు. – కవిటి

క్లుప్తంగా

జైభీమ్‌సేన నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న జైభీమ్‌సేన ప్రతినిధులు

మందస: జైభీమ్‌సేన మండల నూతన కార్యవర్గం ఎన్నిక మండల కేంద్రమైన మందసలో ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా నగిరి అరుణ్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా కలిగాన ఆనంద్, కోశాధికారిగా మిస్క మోహనరావుతో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో జైభీమ్‌సేన జిల్లా ప్రధాన కార్యదర్శి డొప్ప వెంకటరావు, ఉపాధ్యక్షుడు బుష్క ఈశ్వరరావు మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

ఉపాధ్యాయుడు మృతికి సంతాపం

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు వై.వెంకట్రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఆపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంతాప సభను నిర్వహించి వెంకట్రావు చిత్రాపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు టి.ఆనందరావు, సీహెచ్ రమణ, ఆర్.వి.ఆర్.మూర్తి, క్రాంతి, చంద్రశేఖర్, వేణుగోపాల్, రాంబాబు, జుదిష్ట, దివాకర్ పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత



సాయాన్ని అందజేస్తున్న రాఘవరావు

టెక్కలి: లింగాలవలస పంచాయతీ సన్యాసిపేట గ్రామానికి చెందిన జన్ని గోపాలరావు ఇటీవల మృతి చెందారు. ఇతను వైఎస్సార్ బీమా పాలసీదారుడు. దీంతో అతని కుటుంబానికి తక్షణ సాయంగా పది వేల రూపాయలు మంజూరైంది. ఈ మొత్తాన్ని గోపాలరావు కుటుంబానికి చెందిన సూర్యం అనే మహిళకు మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.మురళీరావు, వెల్ఫేర్ సహాయకుడు కె.శ్రీనివాస్, వలంటీర్లు సీహెచ్.శారద, టి.తవిటినాయుడు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి



దుస్తులు అందజేస్తున్న ఎస్సై గోవిందరావు

ఇచ్ఛాపురం: తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను పిల్లలు బాగా చదివి నెరవేర్చాలని ఇచ్ఛాపురం పట్టణ ఎస్సై కె.గోవిందరావు అన్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక బీసీ వసతి గృహం విద్యార్థులకు ఆదివారం దుస్తులను పంపిణీ చేశారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే చదువుపై ప్రత్యేక దృష్టిసారించాలని పిల్లలకు సూచించారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు బుడ్డెపు త్రినాథ్, యు.రాజా పాల్గొన్నారు.

టీడీపీ సర్పంచ్ అభ్యర్థినికి పింఛన్ అందజేత



తులసమ్మకు పింఛన్ అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాధావల్లభాపురం పంచాయతీలో టీడీపీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా సీపాన తులసమ్మ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈమెకు ప్రభుత్వం వితంతు పింఛన్ మంజూరు చేసింది. దీంతో సర్పంచ్ కిల్లి లోలాక్షి, వైఎస్సార్‌సీపీ నాయకులు కిల్లి అజయ్‌కుమార్, బి.కృష్ణారావు, బి.గురివినాయుడు, బి.మల్లేశ్వరరావు, వై.శ్యామలరావు చేతుల మీదుగా తులసమ్మకు పింఛన్ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సహాయకుడు దంతేశ్వర్, గ్రామ వలంటీర్ అశ్విని ఉన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పేందుకు దీన్ని ఉదాహరణగా చెప్పవచ్చునని పార్టీ నాయకులు అన్నారు.

13న త్యాగరాజ ఉత్సవం

ఇచ్ఛాపురం రూరల్: టి.బరంపురంలో ఈ నెల 13వ తేదీన త్యాగరాజ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు జానపద కళాకారుడు తిప్పన ధనుంజయరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వాయులీన నాథ కిశోరం మావుదూరు సత్యన్నారాయణశర్మచే కచేరీ కార్యక్రమం ఉంటుందన్నారు.

అక్రమాలను అరికట్టేందుకు..



అక్రమ రవాణా, వ్యాపారాలపై ఫిర్యాదు చేసేందుకు కేటాయించిన టోల్ ఫ్రీ నంబరుతో టెక్కలి తహసీల్దారు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసి ఫ్లెక్సీ



టెక్కలి హైవేపై ఏర్పాటు చేసిన 14500 టోల్ ఫ్రీ నంబరు ఫ్లెక్సీ

టెక్కలి: ప్రభుత్వం అందజేస్తున్న పారదర్శక పాలనలో భాగంగా అక్రమాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. కొన్ని రకాల వస్తువుల అక్రమ రవాణాపై సామాన్యులు సైతం కొరడా ఝుళిపించే విధంగా వారి చేతికి అస్త్రాన్ని అందజేస్తున్నారు. గంజాయి, అక్రమ మద్యం, సారా, జూదం, ఇసుక అక్రమ రవాణాతో పాటు ఇతర మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేస్తున్నట్టు తెలిస్తే తక్షణమే 14500 టోల్ ఫ్రీ నంబర్‌తో నేరుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే విధంగా ప్రచారం చేస్తున్నారు. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇటువంటి ప్రచార పోస్టర్లను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారు. ఫిర్యాదు చేసేవారికి ఎటువంటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఉపాధి పనులు ప్రారంభించండి

● డ్వామా పీడీ చిట్టిరాజు



సిబ్బందితో మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు

వజ్రపుకొత్తూరు: అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఒక్కో పంచాయతీ నుంచి కనీసం మూడు వందలమంది వేతనదారులు పనులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. వజ్రపుకొత్తూరు మండల ఉపాధి హామీ పథకం కార్యాలయాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిర్లక్ష్య ధోరణిని సహించేది లేదని హెచ్చరించారు. పని ప్రదేశాల వద్ద వేతనదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, పంచాయతీ, మండల స్థాయిలో అన్ని రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. మండలంలో ఇప్పటికే గుర్తించిన లేబర్ బడ్జెట్ మేరకు అంచనా వేసి తక్షణమే పంపించాలని ఆదేశించారు. జాబ్ కార్డులకు అధార్ అనుసంధాన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా నాటిన మొక్కల్లో పోయిన వాటి స్థానంలో కొత్తవి నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. కోర్స్ డైరెక్టర్ వై.వి.రమణ, ఏపీఓ కేశవరావు, ఈసీ హరినాథ్ ఉన్నారు.

పండుగ నేపథ్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు

● డీఎస్పీ శివరామరెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ శివరామిరెడ్డి తదితరులు

కాశీబుగ్గ: సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపడుతున్నామని కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామరెడ్డి అన్నారు. ఎఫెక్టివ్ పోలీసింగ్ పేరుతో కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి నుంచి పలాస వరకు పోలీసు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన పది మందికి మెగాఫోన్లను అందజేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. పండుగ నేపథ్యంలో మహిళలు జంట పట్టణాల్లో వివిధ వస్తువులు కొనుగోలు చేయడానికి వస్తుంటారని.. ఆ సమయంలో వారికి ఎటువంటి సమస్యలు ఎదురుకాకుండా ఎఫెక్టివ్ పోలీసింగ్ చేస్తున్నామన్నారు. విధుల్లో ఉండే పోలీసులు ట్రాఫిక్, నేరాల పరంగా ఎటువంటి సంఘటనలకు ఆస్కారం లేకుండా తక్షణ చర్యల కోసం విజయవాడ నుంచి మెగాఫోన్లను తెప్పించామని వివరించారు. బ్లూకోల్ట్, రక్షక్, దిశ టూవీలర్, డే బీట్‌లో కానిస్టేబుల్, ట్రాఫిక్ టూవీలర్ డ్యూటీలో ఉండే ఉద్యోగి వద్ద మెగాఫోన్ ఉంటుందన్నారు. చైన్‌స్నాచింగ్, ఇతర సమస్యలు ఏమి జరిగిన ముఖ్యకూడళ్లలో సిబ్బంది ఎలర్ట్‌గా ఉంటారన్నారు. తక్షణమే అనుమానితులను అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాశీబుగ్గ సీఐ గుగ్గిలాల శ్రీనివాసరావు, ఎస్సై రమేష్‌కుమార్, వివిధ విభాగాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తీరంలో శ్రమదానం



తీరంలో సేకరించిన వ్యర్థాలతో యువకులు

సోంపేట: సముద్ర తీరాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని ఎర్రముక్కాం గ్రామ యువత పిలుపునిచ్చారు. ఆదివారం గ్రామ సమీపంలోని తీరంలో శ్రమదానం చేశారు. వ్యర్థాలను సేకరించి డంపింగ్ కేంద్రానికి తరలించారు. కార్యక్రమంలో గ్రామస్తులు బైపల్లి కామేశ్వరరావు, బాలరాజు, బైపల్లి పాపారావు, బైపల్లి బాబూరావు, కోనేటి జగన్, బైపల్లి రమేష్, శివ పాల్గొన్నారు.

ఉత్సాహంగా కళింగ సంక్షేమ సంఘ వనసమారాధన



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి చినబడం తోటలో కళింగ సంక్షేమ సంఘ వనసమారాధన ఆదివారం ఉత్సాహంగా జరిగింది. కార్యక్రమానికి స్పీకర్ తమ్మినేని సీతారాం హాజరై మాట్లాడారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం సమన్వయకర్త పిరియా సాయిరాజ్, కూన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

టెక్కలి రూరల్: స్థానిక శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన గేదెల లక్ష్మీనారాయణ (60 శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొదుతూ ఆదివారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీనారాయణ కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో ఈ నెల నాలుగో తేదీన నిత్యం వాడే మాత్రలను అధికంగా వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుర్తించిన కుటుంబసభ్యులు టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు చేసి పరిస్థితి విషమంగా ఉండడంతో మేరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయినట్టు టెక్కలి ఎస్సై రామకృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సంగీత విభావరి రేపు

సోంపేట: త్యాగరాజ 176వ ఆరాధనోత్సవాల సందర్భంగా నిమ్మన పురుషోత్తం కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల పదో తేదీన ప్రఖ్యాత సంగీత విద్వాంసులతో సంగీత విభావరిని స్థానిక సంస్కారభారతి కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ ఆదివారం తెలిపారు. వారణాశి బెనరాస్ యూనివర్సిటీకి చెందిన గాత్ర కళాకారుడు కె.శశికుమార్, మృదంగం అసిస్టెంట్ బి.సత్యవరప్రసాద్, విజయనగరానికి చెందిన హనుమంత్ రామచరణ్, యానం కళాకారులు కె.వి.వి.సత్యనారాయణమూర్తి తదితరులు విభావరిని నిర్వహిస్తారన్నారు. సంగీత కళాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ప్రజా సంకల్పయాత్ర విజయోత్సవం

ఇచ్ఛాపురం రూరల్: ప్రతిపక్ష నేతగా ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజాసంకల్పయాత్రకు సోమవారంతో నాలుగేళ్లు పూర్తవుతున్నాయి. ఈ సందర్భంగా లొద్దపుట్టిలోని విజయ స్థూపం వద్ద సోమవారం సాయంత్రం విజయోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు వైస్సార్‌సీపీ మండల కార్యదర్శి రాంపత్ని చిట్టిబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్ హాజరవుతారన్నా రు. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

భయపెట్టిన మంటలు..

స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని ఖాళీ స్థలంలో ఉన్న వ్యర్థాల నుంచి ఆదివారం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కాలనీ 18వ లైన్‌లో ఉన్న ఖాళీ స్థలంలో చుట్టుపక్కల ఉంటున్న వారు వ్యర్థాలను అక్కడ వేస్తుంటారు. అందులో నుంచి మంటలు చెలరేగడంతో పాటు బాణసంచా పేలిన శబ్దం రావడంతో ప్రజలు ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో తెలియక కొద్దిసేపు కలవరానికి గురయ్యారు. స్థానికులు ధైర్యం చేసి సమీప ఇళ్ల మేడలపై ఉన్న ట్యాంకుల నుంచి నీటిని తీసుకొని వచ్చి మంటలపై కుమ్మరించడంతో అదుపులోకి రావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

నేడు పలు సేవా కార్యక్రమాలు

కోటబొమ్మాళి: ప్రతిపక్షనేత హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు సోమవారంతో నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు వైఎస్సార్‌సీపీ నాయకుడు గెడ్డవలస నాగభూషణరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండలానికి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

రేపటి నుంచి బొరివంకలో కబడ్డీ పోటీలు

కవిటి: మండలంలోని ఉద్దానం యూత్‌క్లబ్ ఆఫ్ బొరివంక పదో వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 10, 11, 12 తేదీల్లో ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాలకు చెందిన జట్లతో ఉత్కళాంధ్రస్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ఈ విషయాన్ని ఎంపీటీసీ సభ్యుడు దుద్ది సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్దానం ప్రాంత క్రీడాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం



బస్‌షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

మందస: గ్రామీణ ప్రాంతాలకు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ అన్నారు. గిరిజన ప్రాంతమైన కొంకడాపుట్టి పంచాయతీలో బస్‌షెల్టర్, రహదారి నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మజ్జి కుమారచంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జి బృందావన్‌గౌడ, సచివాలయం కన్వీనర్లు సవర రాజు, సవర సుబ్బారావు, పార్టీ నాయకులు సవర బాలకృష్ణ, లండ కోదండ, పులారి తవిటయ్య, సవర రాములు, సవర రామ్మూర్తి, గణేశ్‌నెపాక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టెక్కలిలో చిల్లర దొంగతనాలు



సీసీ పుటేజీలో రికార్డు అయిన చోరీ దృశ్యం

టెక్కలి రూరల్: టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో చిల్లర దొంగతనాలు జరిగినట్టు స్థానికులు తెలిపారు. మండాపాలెం కాలనీ, నాలుగురోడ్లు జంక్షన్ వద్ద ఉన్న పలు షాపుల్లో ఆదివారం వేకువజామున దొంగతనాలు జరిగినట్టు చెప్పారు. నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న నెయ్యిల మాధవరావుకి చెందిన పాన్‌షాపులో దొంగలు చొరబడి రూ.5 వేలు నగదుతో పాటు రూ.3 వేల విలువైన సిగరెట్లు, కూల్ డ్రింకులు పట్టుకుపోయారు. అలాగే మండపాలెం కాలనీ సమీపంలోని దుర్గామల్లేశ్వరి ఆలయం బయట ఉండే హుండీ, ఆలయం సమీపంలో ఉన్న కాంతమ్మ కొబ్బరికాయలు షాపులో రూ.2 వేలు నగదు చోరీ చేశారు. అక్కడకు సమీపంలో ఉన్న రౌతు రాజుకు చెందిన షాపులో కూడా చోరీకి యత్నించినప్పటికీ తలుపులు తెరుచుకోకపోవడంతో అక్కడి నుంచి వెళ్లివారు. చోరీలన్నీ ఆదివారం వేకువజామున జరిగినట్లు చెబుతున్నారు. ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి చోరీలకు పాల్పడినట్లు సమీపంలో ఉన్న సీసీ పుటేజీల ఆధారంగా గుర్తించారు. ఆదివారం ఉదయం దొంగతనాలు జరిగినట్టు గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టెక్కలి ఎస్సై రామకృష్ణ తెలిపారు.

• రంగోయి 'కళకళ'



కోలాటం ఆడుతూ..



ఎరుకల కథ చెబుతున్న కళాకారులు



చిందేస్తున్న గిడుగు రామ్మూర్తి మునిమనవరాలు



రేగులపాడు కళాకారుల తప్పెటగుళ్ల ప్రదర్శన

రంగోయి గ్రామం ఆదివారం కళాకారులతో కళకళలాడింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు బద్రి కూర్మారావు ఆధ్వర్యంలో 20 ఏళ్లుగా నిర్వహిస్తున్న కళాజాతర ఈసారి కూడా కళాభిమానుల ప్రశంసలు అందుకుంది. సుమారు 30 కళలకు చెందిన పల్లె కళాకారులు ఒకే వేదికపై ప్రదర్శనలు ఇచ్చి ఆహూతలను అలరింపజేశారు.

– కాశీబుగ్గ